# సీఎం కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం



ఇబ్రహీంనగర్‌లో తీర్మానపత్రాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, ఎంపీపీ మాణిక్యరెడ్డికి అందజేస్తున్న తుర్కకాశి సంఘం సభ్యులు

- సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ నంబర్ వన్
- సీఎం కేసీఆర్ రూపొందించిన మ్యానిఫెస్టో అద్భుతం
- మూడోసారి సీఎంగా కేసీఆర్ కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు..
- జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ

చిన్నకోడూరు, నవంబర్ 2 : అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణను దేశానికే రోల్‌మోడల్‌గా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజా శర్మ అన్నారు. కేసీఆర్ మూడోసారి సీఎం కావాలని ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారన్నారు. గురువారం మండలంలోని ఇబ్రహీంనగర్ తుర్కకాశి సంఘం, రామన్నపల్లి గ్రామస్తులు మంత్రి హరీశ్‌రావుకే ఓటు వేస్తామని తీర్మాన పత్రాన్ని జడ్పీ చైర్‌పర్సన్, ఎంపీపీ కూర మాణిక్యరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన మిషన్ భగీరథను కేంద్రప్రభుత్వం హర్ ఘర్ జల్ పేరు మార్చి అమలు చేస్తున్నదన్నారు. మన పథకాలు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లు గుర్తుచేశారు. అనంతరం ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు 24గంటలు కరెంట్ అందిస్తున్నదన్నారు. మంత్రి హరీశ్‌రావుకు ప్రతి గ్రామంలో అనూహ్య స్పందన వస్తున్నదన్నారు. కేసీఆర్‌ను మూడోసారి సీఎంగా కేసీఆర్ కావాలని ప్రజలందరూ కోరుకుంటునట్లు తెలిపారు.

**మహిళలకు రూ.400లకే గ్యాస్ సిలిండర్**

మంత్రి హరీశ్‌రావును లక్షా యాభై వేల భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నాని జడ్పీ చైర్‌పర్సన్ అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను అద్భుతంగా ఉందన్నారు. భూమి ఉన్న లేకున్నా కుటుంబ యజమాని మరణిస్తే రూ.5లక్షలు బీమా సౌకర్యం వర్తిస్తున్నదన్నారు. వృద్ధులకు పింఛన్ రూ.3వేలు, దివ్యాంగులకు రూ.6వేలు, సౌభాగ్యలక్ష్మి పథకం కింద పేద కుటుంబంలో అర్హులైన మహిళలకు రూ.3వేలు, పేద కుటుంబాలకు ఆరోగ్యశ్రీలో రూ.15లక్షలు, మహిళలకు రూ.400లకే గ్యాస్ సిలిండర్‌ను అందిస్తామని సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోలో పెట్టారని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు కనకరాజు, ఎంపీపీ పాపయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంటయ్య, సర్పంచ్ నెమలి సుభాష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఉమేశ్‌చంద్ర, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రవీందర్‌రెడ్డి, వైకుంఠం, మధుసూదన్‌రెడ్డి, శ్రావణ్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్యర్థితో పోటీ కాదు.. మెజార్టీతోనే పోటీ

- అభివృద్ధిని వివరించి ఓట్లు అడుగుదాం
- మంత్రి హరీశ్‌రావును భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు
- 24వ వార్డు కార్యకర్తలకు దిశానిర్దేశం



సిద్దిపేటలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు

సిద్దిపేట, నవంబర్ 2 : ప్రత్యర్థి పార్టీతో పోటీ కాదు.. మెజార్టీతోనే మనకు పోటీ ఉంటుందని, కండ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓట్లు అడుగుదామని మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. గురువారం పట్టణంలోని 24వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజుతో కలిసి ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు గెలుపు ఖాయమన్నారు. పట్టణంలో అన్ని వార్డుల్లో పోలింగ్ శాతం పెరగాలని, కౌన్సిలర్లు ఆ దిశగా తమ వార్డు బూత్‌స్థాయి కన్వీనర్లు, వంద ఓటర్ల ఇన్‌చార్జిలు వార్డుల్లోని ప్రజల వద్దకు వెళ్లి అభివృద్ధిని వివరించాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలో ఒక కుటుంబ సభ్యుడు మంత్రి హరీశ్‌రావు అని, ఆపద, సంతోషంలో ఉన్న మనకు గుర్తుకు వచ్చే వ్యక్తి మంత్రి అన్నారు. మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించి సిద్దిపేట పేరును రాష్ట్రవ్యాప్తంగా వినబడేలా చేద్దామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, గుండ్ల యోగేందర్, ఎడ్ల అరవింద్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సత్తయ్య, జిల్లా సివిల్ సప్లై విజిలెన్స్ కమిటీ సభ్యుడు నాయకం వెంకటేశ్, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు రామచందర్‌రావు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరీశ్‌రావుకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు

నంగునూరు, నవంబర్ 2 : మండలంలోని జేపీ తండా గ్రామస్తులతోపాటు తిమ్మాయిపల్లి, భాషా గూడెం గ్రామంలోని రెడ్డి, ముదిరాజ్, యాదవ, నాయీ బ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, ఎస్సీ కుల సంఘాల ఆధ్వర్యంలో మంత్రి హరీశ్‌రావుకు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానపత్రం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనగోని లింగంగౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ తడిసిన ఉమ, రాష్ట్ర ఆయిల్‌పామ్ వెల్ఫేర్ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావుకు లక్షన్నర మెజార్టీ దిశగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని పలు గ్రామాలు మంత్రి హరీశ్‌రావుకే మద్దతు తెలుపుతూ ముక్త కంఠంతో నినదిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, మల్లయ్య, సర్పంచులు, బీఆర్ఎస్వీ నాయకులు పాల్గొన్నారు.

**'కండ్ల ముందు అభివృద్ధి.. కంటి ముందు అభ్యర్థి'**

సిద్దిపేట రూరల్, నవంబర్ 2: రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన అభివృద్ధిపై మండలంలోని పెద్దలింగారెడ్డిపల్లిలో గురువారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. 'కండ్లముందు అభివృద్ధి.. కంటి ముందు అభ్యర్థి' అనే నినాదంతో ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి కారు గుర్తుకు ఓటేసి హరీశ్‌రావును గెలిపించుకోవాలని గ్రామస్తులను నాయకులు కోరారు. ప్రచారంలో పెద్దలింగారెడ్డిపల్లి సర్పంచ్ తౌటి ఉదయశ్రీతిరుపతి, బీఆర్ఎస్వీ సోషల్ మీడియా కన్వీనర్ గుర్రం రాజశేఖర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పంగ ప్రసాద్‌రెడ్డి, బీఆర్ఎస్వీ నాయకులు రాకేశ్, అజయ్, రాజిరెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



నంగునూరు :తిమ్మాయిపల్లిలో ఏకగ్రీవ తీర్మాన పత్రం అందజేస్తున్న కుల సంఘాల నాయకులు



సిద్దిపేట రూరల్ : పెద్దలింగారెడ్డిపల్లిలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్

## ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్**

సిద్దిపేట అర్బన్, నవంబర్ 2 : కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. గురవారం కలెక్టరేట్‌లో ఎన్నికల విభాగం అధికారులతో సమావేశం నిర్వహించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ బాధ్యతలో భాగంగా డీఆర్ఎస్ నాగరాజమ్మ, ఏవో అబ్దుల్ రెహమాన్‌ను నోడల్ అధికారులుగా నియమిస్తున్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ముద్రణ నుంచి ఓటింగ్ వరకు ఎన్నికల నియమావళి ప్రకారం విధులు నిర్వహించాలన్నారు. రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల విభాగం నుంచి రోజు ఎన్నికల ప్రక్రియ రిపోర్ట్‌ను ఎలాంటి తప్పులకు తావివ్వకుండా జాగ్రత్తగా పరిశీలించి పంపించాలన్నారు. దుబ్బాక, హుస్నాబాద్ ఆర్వోలు గరిమా అగర్వాల్, బెన్ షాలం, ఎన్నికల సూపరింటెండెంట్ రామేశ్వర్, ఎలక్షన్ డీటీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అవయవదానంపై అవగాహన కలిగి ఉండాలి

సిద్దిపేట అర్బన్, నవంబర్ 2 : అవయవదానంపై అవగాహన ఉండాలని అమ్మ నేత్ర, అవయవ శరీర దాతల సంఘం అధ్యక్షుడు ఈశ్వర లింగం అన్నారు. గురువారం మండలంలోని మిట్టపల్లి శివారులో గల సురభి వైద్య విజ్ఞాన దవాఖానలో అవయవ దానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర లింగం మాట్లాడుతూ మానవ శరీరంలో అవయవాలు అతి ముఖ్యమైనవన్నారు. అనంతరం సదాశయ ఫౌండేషన్, స్పందన, అమ్మ నేత్ర అవయవదాన శరీర దాతల సంఘం సభ్యులు పాల్గొని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు, పీఆర్వో పరశురాములు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యసిద్ధేశ్వర స్వామి ఆలయానికి విగ్రహాల తరలింపు

సిద్దిపేట అర్బన్, నవంబర్ 2 : పట్టణం శివారులో గల చర్విత మెడోస్‌లో నూతనంగా నిర్మించిన శ్రీపాద కార్యసిద్ధేశ్వర స్వామి ఆలయానికి నంగునూరు మండలం రాంపూర్ దత్తక్షేత్రం నుంచి గురువారం స్పటిక లింగం, దత్తాత్రేయ స్వామి విగ్రహాలను తరలించారు. ముందుగా దత్తక్షేత్రం వ్యవస్థాపకుడు శ్రీపాదశర్మ దంపతులు, చర్విత మెడోస్ సీఎండీ జీడిపల్లి హరికృష్ణ దంపతులు రాంపూర్ దత్తక్షేత్రంలోని కాశీ విశ్వనాథస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహాలనలు పూలరథంపై ఊరేగింపుగా రాంపూర్ దత్తక్షేత్రం నుంచి చర్విత మెడోస్‌లో రోబోటిక్ త్రీడీ టెక్నాలజీతో నిర్మించిన శ్రీపాద కార్యసిద్ధేశర్వ స్వామి దేవస్థానానికి తరలించారు.

## జాతీయస్థాయి యోగా పోటీలకు రాఘవాపూర్ విద్యార్థి



వ్యాయామ ఉపాధ్యాయుడితో విద్యార్థి అవినాశ్

సిద్దిపేట రూరల్, నవంబర్ 2 : జాతీయ స్థాయి యోగా పోటీలకు మండలంలోని రాఘవాపూర్ ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థి పడిగె అవినాశ్ ఎంపికయ్యాడు. మూడు రోజులపాటు సిద్దిపేట జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో అండర్-14 విభాగంలో ఎంపికయ్యాడని గురువారం వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటస్వామి తెలిపారు. ఎంపికైన అవినాశ్‌ను ఎంపీపీ శ్రీదేవీరామచందర్‌రావు, హెచ్‌ఎం మంజు భార్గవి, ఎస్ఎంసీ చైర్మన్ రామిండ్ల కనకరాజు, ఉపాధ్యాయులు రాజమౌళి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్, శశికుమార్, దీవనమ్మ, రమేశ్, అమరేంద్రప్రసాద్, శోభారాణి, రేణుక, పోచయ్య అభినందించారు. జాతీయ పోటీలు డిసెంబర్‌లో త్రిపుర రాష్ట్రం అగర్తలో జరగనున్నాయి. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చి జిల్లా, రాఘవాపూర్‌కు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**BUSINESS OFFER**

★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.